# ప్రజాజ్యోతి ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
గురువారం | 3 | జూలై | 2025 | పేజీలు: 5




## చేనేత కార్మికులకు రుణమాఫీ విడుదల

5




- ఇసుక రవాణాలో పారదర్శకతకు చర్యలు
- మండల స్థాయిలో ఇసుక బజార్లు
- ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం మాత్రమే ఇసుక సరఫరా జరగాలి
- అక్రమ ఇసుక రవాణాపై కఠినంగా చర్యలు
- జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- ప్రభుత్వ పథకాలు అమలు పై సమీక్ష

### జిల్లాలో పూర్తిగా ...

# ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి

5



## ఆదిలాబాద్ పట్టణ సమాఖ్య పరిధిలోని 15 గ్రామ సంఘాలకు రూ. 151863 ఇన్సెంటివ్

అదిలాబాద్ జిల్లా స్త్రీనిధి రీజినల్ మేనేజర్ పూర్ణచందర్

**ఆదిలాబాద్ బ్యూరో జులై 2, (ప్రజాజ్యోతి):** ఆదిలాబాద్ జిల్లాలో ఆదిలాబాద్ పట్టణ సమాఖ్య పరిధి లోని 15 గ్రామ సంఘాలకు రూ. 151863 ఇన్సెంటివి ప్రో త్సాహం గ్రామ సంఘాలు ఖాతాలో జమ చేసినట్లు, గ్రామీణ ప్రాంతాల 7 మండల మహిళా సమాఖ్య పరిధిలోని 27 గ్రామ సంఘాల

..మిగతా 2లో




### గిరిజన పాఠశాలల విద్యార్థులకు

# నాణ్యమైన విద్యతో పాటు భోజనం అందించాలి

2

# ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి కమిటీ సభ్యులు కృషి చేయాలి

ఎమ్మెల్యే పాయల శంకర్



5

## పట్టణ సమాఖ్య పరిధిలోని 15 గ్రామ సంఘాలకు రూ.151863 ఇన్సెంటివ్

(మొదటి పేజీ తరువాయి... )



ఇన్సెంటివి ప్రోత్సా హం రూ.352.051 గ్రామ సం ఘాలలో ఖాతాలలో జమ చేసి నట్లు ఆదిలాబాద్ జిల్లా స్త్రీనిది రీజినల్ మేనేజర్ పూర్ణచంద ర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదిలా బాద్ జిల్లాలోని మండలాల వారీగా గ్రామ సంఘాల ఖాతాలలో జమ చేసిన ఇన్సెంటివ్ ప్రోత్సాహక రూపాయలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. ఆది లాబాద్ పట్టణ సమాఖ్య పరిధిలోని 15 గ్రామ సంఘాల కు రూ.151863. బజార్ మం డల సమాఖ్య పరిధిలోని మూ డు గ్రామ సంఘాలకు రూ.18 938.బోథ్ మండల మహిళా సమాఖ్య పరిధిలోని 8 గ్రామ సంఘాలకు రూ. 95825 ఇ చ్చోడ మండల సమాఖ్య పరి ధిలోని 03 గ్రామ సంఘాలకు రూ 22696 లు, ఇంద్రవెల్లి మండల సమాఖ్య పరిధిలోని 1 గ్రామ సంఘానికి రూ.204 36, నేరేడిగొండ మండల స మాఖ్య పరిధిలోని 06 గ్రామ సంఘాలకు రూ.118461 సిరికొండ మండల సమైక్య పరి ధిలోని 1 గ్రామ సంఘానికి రూ.21176. ఉట్నూర్ మండ ల మహిళా సమాఖ్య పరిధిలో ని 06 గ్రామ సంఘాలకు రు. 54487. మొత్తం జిల్లాలోని ఆ దిలాబాద్ పట్టణ సమాఖ్య తో పాటు గ్రామీణ ప్రాంతాలలోని ఏడు మండల మహిళా సమై క్య పరిధిలోని 42 గ్రామ సం ఘాలకు మొత్తం రూపాయలు 503914 స్త్రీనిది ద్వారా మం జూరైన ఇన్సెంటివి ప్రోత్సాహక రూపాయలను గ్రామ సంఘాల ఖాతాలో జమ చేయడం జరి గిందని, ఆదిలాబాద్ జిల్లా స్త్రీ నిది రీజినల్ మేనేజర్ పూర్ణచం దర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీ నిధి బ్యాంకు నుంచి అప్పు పొందు తున్న స్వయం సహాయక సం ఘాలు క్రమం తప్పకుండా ప్రతి నెల నెల అసలు వడ్డీ చెల్లించి న గ్రామ సంఘాలకు ఇన్సెంటి వి ప్రోత్స రూపంలో గ్రామ సం ఘాల పనితీరు స్త్రీనిది బ్యాం కు నుంచి తీసుకున్న అప్పులు తిరిగి అప్పు చెల్లింపులు పరి గణంలో తీసుకొని గ్రామ సం ఘాలకు ప్రోత్సహక రూపంలో డబ్బులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీనిది అసిస్టెం ట్ మేనేజర్ చిరంజీవి, బోథ్ ఏపీఎం మాధవ్ ఎస్ వి ఈ పి ఏపిఎం మాధవి బోథ్ మండల మహిళాఖ్యా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**టిపిసిసి జనరల్ సెక్రెటరీ రహమత్ హుస్సేన్**



**రామకృష్ణాపూర్, జులై02,(ప్రజాజ్యోతి):** చెన్నూరు ఎమ్మెల్యే కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి నివాసంలో బుధవారం చెన్నూరు నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశనికి ముఖ్యఅతిథిగా టిపిసిసి జనరల్ సెక్రెటరీ మంచిర్యాల జిల్లా పరిశీలకులు రహమత్ హుస్సేన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు రానున్న రోజుల్లో స్థానికంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు.ఈ నెల 4న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ మూమెంట్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లికార్జున్ కార్గే ముఖ్యఅతిథిగా పాల్గొని కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను కలుసుకొని వారిని ఉద్దేశించి మాట్లాడతారని అన్నారు. ఈ కార్యక్రమానికి చెన్నూరు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న హామీలను ప్రజల్లోకి తీసుకు వెళ్తూ పార్టీ బలేపేతానికి కృషి చేయాలని అన్నారు.అదే విధంగా 2029 పార్లమెంటు ఎలక్షన్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడానికి కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాలను బలోపేతం చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రానికి బిజెపి ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను తిప్పి కొట్టాలన్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ మాజీ జనరల్ సెక్రటరీ, పీసీసీ మెంబర్ పిన్నింటి రఘునాథరెడ్డి, సీనియర్ నాయకులు సోతుకు సుదర్శన్, నిలయ్య, మహేష్ తివారి, మోహన్ రెడ్డి, ఫయాజ్, సూర్యనారాయణ, ఉపేందర్ గౌడ్, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## గిరిజన పాఠశాలల విద్యార్థులకు

# నాణ్యమైన విద్యతో పాటు భోజనం అందించాలి






**ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్త**

**ఆదిలాబాద్ బ్యూరో జులై 2, (ప్రజా జ్యోతి):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ని గిరిజన పాఠశాలల్లో చదువు కుంటున్న గిరిజనులకు నాణ్య మైన విద్యతో పాటు భోజనం అందించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కుష్బూ గుప్తా ఆదేశించారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన సంక్షేమ సం స్థల డిటిడివో లుఎటిడివొలు /పిఎం ఆర్ సి సిబ్బంది హెచ్ ఎంలు, ఎస్ సి ఆర్ పి లు, హెచ్ డబ్లు ఓ లతో పి ఎం ఆర్ సి కేబి కాంప్లెక్స్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉట్నూర్ ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీ సర్ మధ్యాహ్నం పూర్వ ఆది లాబాద్ జిల్లాలోని అన్ని డిడి ఎస్ / డిటిడివో లు, ఏటిడివొ, హెచ్ఎంఎస్, ఎస్ సి ఆర్ పి ఎస్, హెచ్ డబ్లు ఓ లు, పి ఎం ఆర్ సి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఉట్నూర్ లోని కె బి కాంప్లెక్స్ పిఎం ఆర్ సి మీటింగ్ హాల్లో పలు ఎజెం డా అంశాలు జారీ చేశారు.బడి బాట కార్యక్రమం కింద తరగ తుల వారీగా కొత్త ప్రవేశాలు. విద్యార్థుల హాజరు వివరాలు. విద్యార్థులకు ఎన్ టి పుస్తకాల సరఫరా,సంస్థలో మెస్ కమిటీ ఏర్పాటు, గిరిజన సంక్షేమ సం స్థలకు ఆహార సదుపాయాల సరఫరా,విద్యార్థుల ఆరోగ్యం పరిశుభ్రత, ఆర్ ఓ ప్లాంట్ పని స్థితి, పాఠశాల/హాస్టల్లో సూ చించిన రిజిస్టర్ల (రికార్డులు) నిర్వహణ,విద్యా కార్యాచరణ ప్రణాళిక 2025-26, గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల ప్రమోషన్, కార్యక లాపాల నవీకరణ, మూసి వే యబడిన గిరిజన సంక్షేమ ప్రా థమిక పాఠశాలల సంఖ్య (ఉ పాధ్యాయులు తక్కువ), మం జూరు చేయబడిన బలానికి వ్యతిరేకంగా ఎన్ని సి ఆర్ టిలు పనిచేస్తున్నాయి. తరగతుల వారీగా గిరిజన సంక్షేమ ప్రాథ మిక పాఠశాలల సంఖ్య పై సమీక్ష నిర్వహిం చారు. ఈ కా ర్యక్రమంలో డీడీ అంబాజీ, టీ టీడీఓ రమాదేవి, ఆర్ సి ఓ ఆ గస్టిన్, ఏసీఎంఓ జగన్, క్రీడాధి కారి పార్థసారథి, జి సి డి ఓ లు ఛాయా, శకుంతల, ఉమ్మడి ఆ దిలాబాద్ జిల్లాల ఏ టి డి ఓ లు ప్రధానోపాధ్యాయులు తది తరులు పాల్గొన్నారు.

## అర్హులైన నిరు పేదలకే ఇందిరమ్మ ఇళ్లు



**లక్ష్మణ చాంద, జులై 2(ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అర్హులైన పేదలకు ఇందిరమ్మ గృహాలను మంజూరి చేయడం జరుగుతుందని నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్ అన్నారు. బుధవారం రోజున లక్ష్మణ చాంద మండల కేంద్రంలో అమీనా బేగం లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి ప్రొసిడింగ్ పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సిరిపురం నాగేష్, ఆత్మ కమిటీ డైరెక్టర్ సమ్మెట రవి, బిట్లింగ్ రజనీకాంత్, అట్ల శ్రీనివాస్ రెడ్డి, కూన పోశెట్టి, కాంగ్రెస్ మైనార్టీ నాయకులు అస్గర్, హుస్సేన్ నజీర్ పాల్గొన్నారు.

## తహసిల్దార్ ముందు బైండోవర్

**తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్**



**బెల్లంపల్లి, జూలై 02 (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లాబీ బెల్లంపల్లి నియోజక వర్గంలో తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధి లోని అచులపూర్ గ్రామానికి చెందిన సైదాం మదునయ్య మద్యం మత్తులో ప్రతి రోజు అత్యవసర సేవలు అయిన డయిల్ 100 నెంబర్కు కాల్ చేసి ఇబ్బందికి గురిచేయడం జరుగుతుంది. పలుమార్లు అతనిని స్థానిక పోలీస్ స్టేషన్కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చిన మార్పు రాకపోవడంతో మధునయ్య ను బుధవారం రోజున తాసిల్దార్ ముందు బైండోవర్ చేయడం జరిగింది .కావున ప్రతి ఒక్కరూ 100 డయల్ నెంబర్ ను అనవసర కారణాలతో ఫోన్ చేయరాదని అత్యవసర ఆపద సమయాల్లో ఆ నంబర్ ను సద్వినియోగం చేసుకోవాలని లేని పక్షంలో వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు.

# సమ్మెను విజయవంతం చేయాలి - జేఏసీ



**మందమర్రి , జూలై 02 ( ప్రజాజ్యోతి):** మందమర్రి ఈ నెల 9వ తేదీన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక సంఘాల జేఏసీ అధ్వర్యంలో బుధవారం పట్టణంలోని ఎ.ఐ.టి.యు.సి కార్యాలయం వేదికగా సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న కార్మిక సంఘాల జేఏసీ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని నలుబై నాలుగు 44 కార్మిక చట్టాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్మికుల వెన్ను విరిచే బ్రిటీష్ నాటి నల్ల చట్టాల రద్దు కోసం పోరాటాల చేసినట్లు తద్వారా 44 కార్మిక చట్టాలను సాధించుకోవడం జరిగినది అన్నారు. బిజెపి ప్రభుత్వం 44 చట్టాలను రద్దు చేస్తూ 4 నాలుగు కోడులుగా విభజించి కార్మిక చట్టాలు లేకుండా చేస్తుందని అన్నారు. వేతన కమిటీలు లేకుండా కార్మికులను కార్మిక సంఘాలను నిర్వీర్యం చేసే ప్రమాదం ఉందని దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని 9వ తేదీన జరుగు దేశవ్యాప్త సమ్మెను సింగరేణిలో సంఘటిత అసంఘటిత కార్మికులు ఓపెన్ కాస్ట్ ఓబి కార్మికులు యావత్ సింగరేణి కార్మిక వర్గం సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ఐఎన్ టి యు సి, కేంద్ర కార్యదర్శి కాంపల్లి సమ్మయ్య, సి ఐ టి యు సెక్రటరీ నాగరాజు గోపాల్, టి బి జి కె ఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ మేడిపల్లి సంపత్, ఐ ఎఫ్ టి యు నాయకులు రాములు, ఏరియా నాయకులు ఎఐటియుసి శైలేంద్ర సత్యనారాయణ, దాగం మల్లేష్, భీమనాదుని సుదర్శనం, సి వి రమణ, పెద్దపెల్లి బానయ్య, ములకలపల్లి వెంకటేశ్వర్లు, ఐఎన్టియు సి నాయకులు శంకర్రావు, మిట్ట సూర్యనారాయణ, దార బిక్షపతి, పానుగంటి వెంకటస్వామి, సి ఐ టి యు రామగిరి రామస్వామి, ఐలయ్య, టి బి జి కె ఎస్ వీరారెడ్డి, తిరుపతి, ఏరియాలోని గనులు డిపార్ట్మెంట్ల పిట్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# కొమురం భీం ఔటర్ రింగ్ వల్ల తరుచూ ప్రమాదాలు





## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో జులై 2, (ప్రజా జ్యోతి):** అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కొమరం భీమ్ జంక్షన్ పున రింగ్ రోడ్డు వల్ల తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి అని, అదిలాబాద్ జిల్లా కలెక్టరే ట్ సమావేశ మందిరంలో బుధవారం జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా కొమురం భీం జంక్షన్ పునః రూపక ల్పన అంశం పై ఆదివాసీ సం ఘ నాయకులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొమురం భీం విగ్రహం చుట్టూ ఏర్పాటు చేసిన ఔటర్ రింగ్ వలన ట్రాఫిక్ నియంత్రణకు స మస్యలు, ప్రమాదాలు ఎక్కువ వుతున్నట్లు తెలిపారు. ఇటీవ ల జరిగిన రోడ్డు ప్రమాదం లో ఒక వ్యక్తి మరణించడం ఇందుకు ఉదాహరణగా పేర్కొ న్నారు. విగ్రహాన్ని ఏమాత్రం తాకకుండా, చుట్టూ ఉన్న రౌం డ్ జంక్షన్ (ఔటర్ రింగ్)ను తొలగించి, ట్రాఫిక్ సురక్షితంగా న డిచేలా పునః రూపకల్పన చే య నున్నట్లు తెలిపారు. ఇప్ప టికే గత రోడ్ సేఫ్టీ మీటింగ్ లో ఈ అంశంపై చర్చించామని, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసిన ప్పటికీ ట్రాఫిక్ నియంత్రణ, ప్ర మాదాలు తగ్గడం లేదని, అం దుకే ఔటర్ రింగ్ కుదింపు నిర్ణయం తీసుకోవాల్సి వస్తుం దని అన్నారు. ఆదివాసీ సంఘ నాయకులతో కలెక్టర్ ఈ విషయంపై చర్చించగా వారి వారి అభిప్రా యాలను కలెక్టర్‌కు విన్నవించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ సురేందర్, ట్రైనీ కలెక్టర్ సలోని, సబ్ కలెక్టర్ యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే

## బెల్లంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాస్ రాంటెంకి



**బెల్లంపల్లి, జూలై 02 (ప్రజాజ్యోతి):** నెన్నెల మండల కేంద్రం లోని కర్జీ జంగాల్ పేటలో నీటి సమస్య వల్ల క్యాన్సర్ మహమ్మారి కల కలం రేపుతుందని బెల్లంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి,తీన్మార్ మల్లన్న టీమ్ ఇంచార్జి శ్రీనివాస్ ఆరోపించారు. బుధవారం రోజున కొట పాపయ్య క్యాన్సర్‌తొ మృతి చెందడంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్, అతని అనుచరులు ఎన్నికల ప్రచారంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి మరిచారని విమర్శి ంచారు. ఇంకా ఎంత మంది చనిపోతే అదికా రులు, నాయకులు పట్టించు కుంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్జీ లో ఇంకో 5 గురుకి క్యాన్సర్ పాసిటివ్ ఉందని వెంటనే కర్జీ గ్రామాన్ని జిల్లా మెడి కల్ అధికారులు సందర్శించి ఎందుకు క్యాన్సర్ వస్తుందో టెస్టులు నిర్వహించాలని కోరారు. మృతుని కుటుంబాన్ని స్థానిక ఎమ్మెల్యే వినోద్ పరామర్శించి నష్ట పరిహారం ఇవ్వాలని, లేని యెడల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.

# 4న హైదరాబాద్‌లో జరిగే సమావేశాన్ని విజయవంతం చేయండి

## టీపీసీసీ కార్యదర్శి బద్దం ఇంద్ర కరణ్ రెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో జులై 2, (ప్రజాజ్యోతి):** ఈనెల 4న హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో జరిగే జైభీం, జైబాపు, జై సంవిధాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీపీసీసీ కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అడి షనల్ ఇన్చార్జ్ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. బుధవారం ఆదిలాబాద్ పట్టణంలోని కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాల యాన్ని ఆయన సందర్శించా రు. కాంగ్రెస్ శ్రేణులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. స్థానికంగా తన దృష్టికి వచ్చిన సమస్యలను అధిష్టానం ముం దు ఉంచుతానని తెలిపారు. శుక్రవారం జరిగే కార్యక్రమంలో పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లి ఖార్జున ఖర్గే పాల్గొంటారని, నియోజక వర్గంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కో రారు. స్థానిక ఎన్నికల్లో విజయం సాధించడం ముఖ్య మని అందుకు ప్రభుత్వ సంక్షేమ ప థకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్ళాలని పిలుపు నిచ్చారు. ఈసమావేశంలో నాయకులు గిమ్మ సంతోష్, పట్టణ అధ్యక్షుడు గుడిపల్లి నగేష్, మాజీ కౌ న్సిలర్లు సందా నర్సింగ్, జఫార్ అహ్మద్, సుధాకర్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు శాం తన్ రావు, లోక ప్రవీణ్ రెడ్డి, రావుల సోమన్న, మల్లయ్య యాదవ్, రాజేశ్వర్ ,శ్రీలేఖ, ల తా, సోనియా మంథని, ప్రభా వతి, ఉయిక ఇందిర తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

## ఎంపీడీవో సుధాకర్ రెడ్డి

**జైనూర్, జులై 2 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం మండలంలో మొదటి విడత కింద మంజూరు చేసిన ఇందిరమ్మ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జైనూర్ ఎంపీడీవో సుధాకర్ రెడ్డి కోరారు. బుధవారం ఎంపీడీవో ఛాంబర్ లో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల దశ విషయాల గురించి మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులపై ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయాలని మొదటి విడత కింద మంజూరైన ఇందిరమ్మ ఇల్లు త్వరగా పూర్తయ్యేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని ఎంపీడీవో కోరారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యం జరగకుండా చూడాలని అన్నారు పంచాయతీలోని అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య పనులపై దృష్టి సారించాలని తాగునీటి పథకాల్లో ఎప్పటికప్పుడు క్లోరినేషన్ పనులు చేయించాలని ఎంపీడీవో కోరారు. అన్ని పంచాయతీలో వనమహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలని పంచా యతీలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించి గ్రామ పెద్దలను ఆహ్వానించాలని అన్నారు. ఇంటింటికి మొక్కలు పంపిణీ చేసి వారు ఇండ్ల ఆవరణలో మొక్కలు నాటే విధంగా అవగాహన కల్పించాలని ఎంపీడీవో కోరారు. పలు విషయాలపై పంచాయతీ



కార్యదర్శులతో సమీక్షించారు. ఈ సమావేశంలో ఎంపీ ఓ మోహన్, ఈజీఎస్ ఏపిఓ జి నగేష్,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రంజిత్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు భూమి పూజ

## కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్నులే నారాయణ



**వాంకిడి, జూలై 02( ప్రజాజ్యోతి ):** వాంకిడి మండల కేంద్రం లోని పట్టణ కేంద్రం లోని రాంనగర్ లో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదా రులకు మంజూరు పత్రాలను అందజేసి అనంతరం భూమి పూజ చెయ్యడం జరిగింది. మండల కాంగ్రెస్ అధ్యక్షులు గురునులే నారా యణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో అర్హులైన ప్రతి పేదవారికి ఇండ్లు ఇవ్వాడమే ప్రభుత్వం యొక్క లక్ష్యం లబ్ధిదారులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ఏళ్ల కాలం రుణపడి ఉంటామని అన్నారు .ఈ కార్యక్రమంలో వాంకిడి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మండొకర్ అనిల్ యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ మాజీ అధ్యక్షులు దుర్గం జీవన్,కాంగ్రెస్ నాయకులు నాగభూషణం, ధర్మ,పంచాయతీ కార్యదర్శి శివకుమార్,బీసీ గోవింద్,శంకర్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు సొంత ఇళ్లు



**బెల్లంపల్లి, జూలై 02(ప్రజాజ్యోతి):** మంచిర్యాల్ జిల్లా తాండూర్ మండల్ మాదారం 3ఇంక్లైన్ గ్రామపంచాయతీలో బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డిబి ఆధ్వర్యంలో పలు ఇంద్రమ్మ ఇళ్లకు ముగ్గు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ పేరం శ్రీనివాస్, ఎంపీటీసీ యశోద రామచందర్, మాజీ ఉప సర్పంచ్ గుణాల శేఖర్, తాండూర్ మండల్ యూత్ కాంగ్రెస్ నాయకులు పుట్ట శ్రీనివాస్ కొండగుర్ల అంజి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దొంతర వేణి రామచంద్ర రామారావు పెరుగు రాజం పంచాయతీ సెక్రెటరీ తోఫి గ్రామస్తులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఇచ్చోడ సిపిఐ కార్యదర్శిగా గంగయ్య



**ఇచ్చోడ రూరల్ జులై 2, (ప్రజా జ్యోతి):** భారతీయ కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఇచ్చోడ మండల ప్రధాన కార్యదర్శిగా కల్లెపల్లి గంగయ్య నియమితుల య్యారు. ఇచ్చోడ మండల సిపిఐ ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి గంగయ్యను ఎన్నుకున్నారు. ఇటీవల ఇచ్చోడలో మండల పార్టీ మహాసభలు నిర్వహించిన విషయం విధితమే. మండలంలో పార్టీ కార్యకలాపాలు విస్తృతంగా నిర్వహి స్తున్న దృష్ట్యా గంగయ్యను మండలా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకు న్నట్టు పార్టీ నాయకులు తెలిపారు. గంగయ్యను మండల ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

## ఇందిరమ్మ గృహాలకు మార్కౌట్ను పరిశీలించిన ఎంపీడీవో రాథోడ్ రాధ



**లక్ష్మణ చాంద, జులై 2 (ప్రజాజ్యోతి) :** మండలంలోని బోరిగాం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బుధవారం రోజున ఎంపీడీ వో రాథోడ్ రాధ ఇందిరమ్మ గృహాలకు మార్కౌట్ను పరిశీలించారు. ఇల్లు మంజూరి అయిన లబ్ధిదారులు త్వరగా మార్కౌట్ చేసుకొని ఇందిరమ్మ యాప్లో పొందు పరచాలని సూచించారు. బేస్మెంట్ లేవల్ పూర్తి చేసుకున్నట్లయితే లబ్ధిదారుల ఖాతాలోకి లక్ష రూపాయలు జమ చేయడం జరుగుతుందని అన్నారు. ఇండ్ల నిర్మాణ పనులు ఎప్పటి కప్పుడు పరిశీలించి పూర్తి అయ్యేలా చూడాలని హౌసింగ్ ఏఈ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దివంగత మాజీ మంత్రి గోడం రామారావు జయంతి



**ఇచ్చోడ రూరల్, జులై 2, (ప్రజా జ్యోతి):** బుధవారం దివంగత అభిమా న నాయకుడు, మాజీ మంత్రి, కీర్తి శేషులు, గోడం రామారావు 93వ జయంతిని ఘనంగా జ రుపుకున్నారు. ఈ సందర్భంగా ఇచ్చోడ లో ఆయన అభిమా నులు, ఆదిలాబాద్ పార్ల మెం ట్ సభ్యులు గోడం నగేష్ అభి మానుల ఆధ్వర్యంలో జయం తి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు వి గ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, టెలికాం బోర్డు డైరెక్టర్ సో న్ కాంబ్లే కృష్ణ కుమార్, నాయకులు పి. తులసిరామ్, నరాల శ్రీనివాస్, పెందుర్ కేశవ్,సజ్జద్, అంబేకర్ పాండుతో పాటు వా రి కుటుంబ సభ్యులు, ఉపా ధ్యాయులు, ఇంద్రవెల్లి, తల మడుగు, గుడిహత్నూర్, ఇచ్చోడ, బోథ్, బజార్ హాత్నూ ర్ పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ను సన్మానించిన జామ మస్జిద్ సభ్యులు



**ఖానాపూర్ జూలై 2 (ప్రజాజ్యోతి ):** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయానికి ఇటీవలే మున్సిపల్ కమి షనర్గా పదవీ బాధ్యతలు స్వీకరించిన సుందర్ సింగ్ ను జామా మస్జిద్ అధ్యక్షులు మహమ్మద్ జహీర్ అహ్మద్ కమిటీ సభ్యులతో కలిసి మున్సిపల్ కార్యాలయంలో శాలువాతో సత్కరించి మొక్కను అందించి సన్మానించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలో నెలకొన్న సమస్యలు వర్షాకాలం కావడంతో పరిశుభ్రతపై ప్రత్యేకంగా దృష్టిలో పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమ మస్జిద్ కోశాధికారి మునీర్ ఉద్దీన్, సభ్యులు నసురుల్లా ఖాన్, మొహమ్మద్ సాజిద్, సయ్యద్ జియా, పట్టణవాసులు తదితరులు పాల్గొన్నారు.

## 7న పాత వాహనాలకు వేలం

**బెల్లంపల్లి, జూలై 02(ప్రజాజ్యోతి):** మంచిర్యాలలోని ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో పాత వాహనాలకు ఈనెల 7న వేలం నిర్వహించినట్లు ఎక్సైజ్ సీఐ గురవయ్య బుధవారం తెలిపారు. ఎక్సైజ్ అధికారులు నిర్వహించిన వివిధ దాడుల్లో పట్టుబడిన 10 వాహనాలకు వేలం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గలవారు 50% ఈఎండి రూపంలో చెల్లించాలని తెలిపారు. ఉదయం 10:30 కు వేలం ఉంటుందని, పూర్తి వివరాలకు మంచిర్యాలలోని ఎక్సైజ్ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

# బాలల బాల్యం - బడులకు అంకితం

- బాల కార్మిక వ్యవస్థను సమిష్టి కృషితో రూపు మాపు దాం
- జిల్లా లోని హెూటళ్లు, పరిశ్రమ లు, ఇటుక బట్టీలు, పెట్రోల్ బంకులలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి
- నెల పాటు జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ కొనసాగనున్న కార్యక్రమాలు
- చట్ట వ్యతిరేకంగా బాలలను, పిల్లలను వెట్టిచాకిరికి వినియో గిస్తున్న వారిపై కేసులు నమో దు చేయాలని ఆదేశం
- పాల్గొన్న వివిధ శాఖల ఉన్నత అధికారులు ఆపరేషన్ ము స్కాన్ సభ్యులు
- పోలీసు ముఖ్య కార్యాలయం లో అన్ని శాఖల అధికారులతో ఆపరేషన్ ముస్కాన్ పై సమీక్ష సమావేశం
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్ బ్యూరో జులై 2, (ప్రజా జ్యోతి):** జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ ను పూర్తిగా నిర్మూలించడానికి అన్ని శాఖల సమన్వయం ఎం తగానో ఉపయోగపడుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. బాలల బాల్యం బ డులకు అంకితం కావాలని, బాలలు కార్మికులుగా, కర్షకు లుగా కొన సాగరాదని తెలిపా రు. చట్ట వ్యతిరేకంగా బాలల ను పనులలో ఉంచుతున్న హెూ టళ్లు, పెట్రోల్ బంకులు, ఇటుక బట్టీలు, దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ కేసులు నమోదు చేయాలని సూచించా రు. చట్ట వ్యతిరేకంగా బాలల ను పిల్లలను కార్మికులుగా విని యోగిస్తున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని అధికారుల కు సూచించారు. ప్రతిరోజు, ప్ర తి ఒక్క ప్రదేశంలో ఆకస్మికం గా తనిఖీలు నిర్వహిస్తూ బాల కార్మికులను నిర్మూలించాలని సూచించారు. ముఖ్యంగా పట్ట ణంలో యాచకులుగా ఉన్న చి న్నారులకు పట్ల ప్రత్యేకంగా వ్యవహరిస్తూ వారిని సంక్షేమ గృహాలకు లేదా బడులకు తర లించాలని సూచించారు. అదే విధంగా గ్రామీణ ప్రాంతాల లో ని ఆదివాసి ప్రజల పట్ల ప్రత్యే కంగా వ్యవహరిస్తూ వారి పి ల్లలు బాల కార్మికులుగా ఉన్న ట్లయితే తల్లిదండ్రులకు సరైన కౌన్సిలింగ్ ఇచ్చి వారిని బడి లో చేర్పించే విధంగా కృషి చే యాలని తెలిపారు. ముఖ్యం గా దాబాలలో ఎలాంటి పిల్లలు చిన్నారులు పనులలో ఉండ కుండా పర్యవేక్షించాలని సూ చించారు. సమిష్టి కృషితో విజ యం సాధించవచ్చు అని బాల కార్మికుల వ్యవస్థను సమూలం గా శాశ్వతంగా నాశనం చేయ వచ్చని ప్రతి ఒక్కరూ కృత ని శ్చయంతో పనిచేసి రాష్ట్ర పోలీ సు వ్యవస్థకు సహకరించి ఉత్త మమైన ప్రతిభ కనబరచాలని తెలిపారు. అదేవిధంగా గత సంవత్సరం రక్షించిన పిల్లలను ప్రస్తుతంగా వారు ఎక్కడున్నా రు, వారి పరిస్థితి ఏంటి, అనేది ఆరా తీయమని అధికారులకు సూచించారు. ప్రతి ఒక్క శాఖ పిల్లలు బడులకు వెళ్లే విధంగా బాధ్యతను వహించాలని తెలి పారు. జిల్లా పోలీస్ శాఖ తర పు నుండి సిసిఎస్ బృందం షీ టీం బృందం ప్రత్యేకంగా ఏర్పా టు చేసిన ఇద్దరు సిఐలతో కూ డిన ముస్కాన్ బృందం సంసి ద్ధంగా ఉంటూ బాల కార్మికుల వ్యవస్థను నాశనం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, సిఐ లు ఎన్ చంద్రశేఖ ర్, గున్వంత్ రావు పద్మ, అంజ మ్మ, జిల్లా సంక్షేమ అధికారి కే. మిల్కాసి డబ్ల్యూ సి చైర్మన్ వెంకట్ స్వామి సిడబ్ల్యుసి స భ్యులు సమీర్ ఖాన్, దశరథ్, డిసిపిఓ రాజేంద్రప్రసాద్, అసి స్టెంట్ లేబర్ ఆఫీసర్లు రాజలిం గు, వినోద్ కుమార్, చైల్డ్ హె ల్ప్ లైన్ కోఆర్డినేటర్ సతీష్ కు మార్, ష్యూర్ ఎన్జీవో డిస్టిక్ కో ఆర్డినేటర్ కె వినోద్, మహిత ఎన్జీవో ప్రతినిధి శ్రీకాంత్, చైల్డ్ హెల్ప్ లైన్, డిసిపియు సిబ్బం ది ఉన్నారు.

## ఖాతాల్లో జమ అయిన పెట్టు బడి సహాయం ఆపవద్దు

**బ్యాంకర్లకు ఆదిలాబాద్ ఎమ్మెల్యే సూచన**



**ఆదిలాబాద్ బ్యూరో జులై 2, (ప్రజాజ్యోతి):** రైతులు వ్యవసాయ పనులు మొదలు పెట్టుకుంటున్న సమ యంలో బ్యాంకర్లు పెట్టుబడి సహాయాన్ని ఆపవద్దు అని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఆదిలాబాద్ రూరల్ మండలం అంకోలి లో ని బ్యాంకులో రైతులకు వారి ఖాతాల్లో జమ అయిన రైతు భరోసా డబ్బులను అప్పుల కింద కట్ చేసుకుంటున్నారని విషయం తెలుసుకుని బ్యాంకు ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారు లతో మాట్లాడారు. రైతు భరో సా, ఉపాధి హామీ డబ్బులను అప్పుల కింద కట్ చేయవద్దని ఇటీవల బ్యాంకర్ల సమావేశం లోని నిర్ణయించారని తెలిపా రు. ఇలాంటి చర్యలు తీసుకుం టే సంబంధిత బ్యాంక్ అధికా రులపై చర్యలు తీసుకుంటా మన్నారు. ఇప్పటికే ఒకపక్క సగం మందికి రుణమాఫీ కాక, మరోపక్క రుణాలు రాక రైతు లు తీవ్ర ఇబ్బందితో విపరీతం గా బాధపడుతున్నారన్నారు. ఈ క్రమంలో వారి ఖాతాలో జ మ అయిన డబ్బులను వారి చేతికి ఇవ్వకుండా నిలుపుదల చేయడం సమంజసం కాదన్నా రు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దయాకర్, శ్రీకాంత్, అశోక్, సాయి గౌడ్, సాయి, ఆశన్న, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ షాపుల్లో నిత్యవసర సరుకులు అందించాలి

**బోథ్, జూలై 2 (ప్రజా జ్యోతి):** చౌక ధరల దుకాణాలలో రాయితీపై బియ్యంతో పాటుగా ఇతర నిత్యావసర సరుకులు అందించాలని బుధవారం బిఆర్ఎస్ నేతలు బోథ్ తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం చౌక ధరల దుకాణా లలో బియ్యం మాత్రమే ఇవ్వడం వలన ఇతర నిత్యావసర సరుకుల కోసం పేద ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారని అన్నారు. దీంతో వారి సంపాదనంతా నిత్యావసర సరుకులు కొనుగోలు చేయటానికి సరిపోవటంతో పేద ప్రజలు ఆర్థికంగా చితికి పోతున్నారని వాపోయారు. కావున రాయితీపై నూనె చక్కెర గోధుమ పిండి జొన్నలు పప్పు దినుసుల లాంటి తదితర సరుకులను చౌక ధరల దుకాణాల ద్వారా ప్రభుత్వమే ప్రజలకు పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ మాజీ చైర్మన్ మల్లెపూల సుభాష్ గ్రంథాలయ మాజీ డైరెక్టర్ వెంకటరమణ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు భీమ బుచ్చన్న మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాట్ ఆర్ యు భీమ్రావు బండారి యానప్ప బీరం పోశెట్టి కుమ్మరి భోజన్న పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు రుణమాఫీ విడుదల



**బోథ్,జూలై 2 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు రుణమాఫీ 33 కోట్లు విడుదల చేసిన సందర్భంగా బోథ్ పద్మశాలిల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పాలాభిషేకం నిర్వహించారు.అనంతరం పద్మశాలి సంఘం నేతలు మాట్లాడుతూ చేనేత రంగం హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్ ఎక్స్పోర్ట్ రంగాలలో అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని నేతన్నల వెంట మేమున్నామని ముఖ్యమంత్రి ఇచ్చిన భరోసా మరువలేనిదని పేర్కొన్నారు. అలాగే చేనేత పద్మశాలి ప్రతి బిడ్డ ఆనందాన్ని వ్యక్తపరిచే సమయమని తెలిపారు.ముఖ్యంగా ప్రభుత్వం చేనేతకు చేయూతను అందించినట్లు అవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మేర్గు భోజన్న గౌరవ అధ్యక్షులు గంగుల మల్లేష్ వడ్లకొండ సురేందర్ సిరిపురం చంద్రమోహన్ కొండా స్వామి ఆడెపు కిరణ్ కుమార్ తౌటు మల్లేష్ కడేరుగుల గోవర్ధన్ తాళ్ల బుచ్చన్న వడ్లకొండ శ్రీనివాస్ జక్కుల మురళి మార్కండేయ కడేరుకుల శేఖర్ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి కమిటీ సభ్యులు కృషి చేయాలి

- చట్టాలు హక్కులపై అవగా హన కల్పించాలి
- ఎమ్మెల్యే పాయల శంకర్



**ఆదిలాబాద్ బ్యూరో జులై 2, (ప్రజా జ్యోతి):** నూతనంగా నియమితులైన ఎస్సీ ఎస్టీ కమిటీ సభ్యులు ఎస్సీ ఎస్టీల అభివృద్ధికి కృషి చేయాలని ముఖ్యంగా వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేయా లని అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి విభాగం పిసి ఆర్ చట్టం 1955 (పిఓఎ) చట్టం 1989 అమలును సమీ క్షించడానికి జిల్లా స్థాయి నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశం బుధవారం కలెక్టరేట్ సమావేశ మంది రంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఎమ్మె ల్యే పాయల్ శంకర్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని యాక్ట్ పై నూతన కమిటి సభ్యులకు పలు సూచనలు సలహాలు చేశారు. ఎజెండా అంశాలు, కమిటీ సభ్యుల కార్యకలాపాలు, 2024 సంవత్స రానికి ఆది లాబాద్ జిల్లా ఎస్సీ, ఎస్టీఎస్ పివోఎ చట్టం కేసులు, పిసిఆర్ చట్టం 1955 కేసులు 2025 సంవత్సరానికి ఆదిలాబాద్ జిల్లా సబ్-డివిజన్ వారీగా ఆదిలాబాద్ ఎస్సీ / ఎస్ టి ఎస్ పివోఎ చట్టం కేసులు , పిసిఆర్ చట్టం 1955 కేసులు (27-06- 2025 వరకు),27-06-2025 నాటికి ఆదిలాబాద్ సబ్-డివి జన్ యొక్క ఎస్సీ /ఎస్ టి ఎస్ పివోఎ చట్టం యొక్క యుఎల్ కేసులు, ఉట్నూర్ డివిజన్ కేసుల వివరాలు యుఐ కేసు వివరాలు 2025 సంవత్సరంలో ఎస్సీల బాధితులకు చెల్లించాల్సిన పరిహారం వివరాలు, 2025 సంవత్స రంలో ఎస్టీల బాధితులకు చెల్లించాల్సిన ప రిహారం వివరాల పై సమీక్షించా రు. ఈ సందర్భంగా శాసన సభ్యులు పాయల శంకర్ మా ట్లాడుతూ నూతనంగా ఎంపికైన ఎస్సీ ఎస్టీ కమిటి సభ్యుల ను అభినందిస్తూ కమిటి స భ్యులు చురుకుగా పనిచేయా లని, ఎస్సీ ఎస్టీ చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, నేరాలు జరగకుండా చూడాలని, పిసిఆర్ ఆక్ట్ 1955, పివోఎ ఆక్ట్ 1989 పౌర హక్కుల రక్షణ చట్టం 1955, అనుసూచిత కులముల, అనుసూచిత, జన జాతుల (అత్యాచార నివార ణ) చట్టము 1989 యొక్క ఉ ద్దేశం సమాజంలో మార్పు కొర కు ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. కొత్తగా ఎన్ని కైన కమిటి సభ్యులు, అధికా రుల పాత్ర కీలకమైందని, సరై న రీతిలో ఈ చట్టాన్ని అమలు చేయాలని ఆన్నారు. ప్రభుత్వ పథకాలు ఎస్సీ,ఎస్టీ ప్రాధాన్య తనిస్తూ సహాయ సహకారాలు అందిస్తున్న కలెక్టర్ ను అభినం దించారు. అందరి సమన్వయం తో ప్రభుత్వ ఫలాలు అందేలా కృషి చేయాలనీ ఆన్నారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడు తూ కొత్తగా ఎన్నికైన సభ్యుల కాలం రెండు సంవత్సరాలు ఉంటుందని, నిరంతరం ప్రతీ రోజూ గ్రామాల్లో పర్యటించి ఎస్సీ, ఎస్టీలకు సమాజానికి మంచి చేసే లా కార్యక్రమాలు చేపట్టి ముందుకు వెళ్లాలని ఆ న్నారు. ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కృషి చేయాలని ఈ సంద ర్భంగా పేర్కొన్నారు. అం తకుముందు షెడ్యూల్డు కులాల అధికారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చట్టం లో ఉన్న విధి విధానాల పై వివ రించారు. ఈ సమావేశం లో అ దనపు కలెక్టర్ శ్యామలా దేవి, ట్రైనీ కలెక్టర్ సలోని, సబ్ కలెక్ట ర్ యువరాజ్, అదునపు ఎ స్పీ, డీఎస్పీ, సంబంధిత అధికారులు పాల్గొ న్నారు .

# జిల్లాలో పూర్తిగా ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి

- ఇసుక రవాణాలో పారదర్శకతకు చర్యలు
- మండల స్థాయిలో ఇసుక బజార్లు
- ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం మాత్రమే ఇసుక సరఫరా జరగాలి
- అక్రమ ఇసుక రవాణాపై కఠినంగా చర్యలు
- జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- ప్రభుత్వ పథకాలు అమలు పై సమీక్ష





**ఆదిలాబాద్ బ్యూరో జులై 2, (ప్రజాజ్యోతి):** జిల్లాలో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు.కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా పలు ఎజెండా అంశాల పై, ఇసుక వెలికితీత, రవాణా అమలు, భూభారతి, మీసేవ పెండెన్సీ, కల్యాణలక్ష్మి/వివాహ ముబారక్ పెండెన్సీ, రేషన్ కార్డుల ధృవీకరణఅంశాల పై సమీక్షించారు.ఈ కార్యక్ర మం లో అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, సబ్ కలెక్టర్ ఉట్నూర్ యువరాజ్, ట్రైనీ కలెక్టర్ స లోని, ఆర్డీఓ వినోద్ కుమార్, డిసిఎస్ఓ, ఏడి మైన్స్,ఎడి ఎ స్ ఎల్ ఆర్ , పిఆర్, ఆర్అండ్‌బి, ఎస్ డబ్ల్యు, ఆర్ డబ్ల్యుఎస్, ఇరిగేషన్ యొక్క ఇ ఇ లు, త హశీల్దార్లు , డిప్యూటీ ఇన్స్పెక్ట ర్ సర్వే, సర్వేయర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొదటగా ఇసుక వెలికితీత, రవాణ, ని ఘా అమలు చేయడం" మీద సహాయ సందాలకులు, గను లు భూగర్భ శాఖ, ఉప సంచా లకులు గ్రౌండ్ వాటర్, కార్యని ర్వాహక శాఖ అదికారులు (ఆ ర్ డబ్లు ఎస్ స్మాల్ ఇరిగేష న్, పంచాయతీ రాజ్ , ట్రైబల్ వెల్ఫేర్ అధికారులతో సమీక్షించారు.

**ఇసుక రవాణాలో పారదర్శక తకు చర్యలు:**

ఇసుక రవాణా లో పారద ర్శకత కు తహశీల్దార్లకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో అక్రమ ఇసుక రవా ణాను పూర్తిగా అరికట్టాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ మేరకు తహశీల్దార్లను ఆదేశిస్తూ, మండల స్థాయిలో ఇసుక బజార్లు (సాండ్ స్టాక్యార్డ్స్) ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీ సుకోవాలని సూచించారు. ఇం దిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు ఉ చితంగా ఇసుక రవాణా జరిగే లా సమగ్ర ప్రణాళికను అమ లు చేయాలని అధికారులకు సూచించారు.ప్రతి తహశీల్దార్ తమ తమ మండలంలో అక్రమ ఇసుక రవాణాపై కఠినంగా చర్యలు తీసుకోవాలని, ప్రభు త్వ మార్గదర్శకాల ప్రకారం మాత్రమే ఇసుక సరఫరా జరగాలని ఆదేశించారు. ఖనిజాభివృద్ధి సంస్థ ద్వారనే రవాణా చేసు కోవాలని ఇంజనీర్ విభాగానికి పలు సూచనలు సలహాలు చేశారు.

## భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులపై సమీక్ష

జిల్లాలో ఇటీవల నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సు లో ప్రజల నుంచి పెద్ద సంఖ్య లో దరఖాస్తులు అందాయి. భూ స్వాధీనం, ఎంట్రీలు/ఎగ్జిట్ లు, రేషన్ కార్డు ఆధారిత ధ్రు వీకరణలు, పుట్టినతేదీ, ఖా తాదారుల మార్పులు, భూ పత్రాల నకలులు, పేర్ల సవరణ లు వంటి అనేక అంశాలకు సంబంధించి ప్రజలు తమ అ భ్యర్థనలు సమర్పించారు. ప్ర జల నుంచి వచ్చిన ఒక్కో దర ఖాస్తు పట్ల నిష్పాక్షికంగా, వేగం గా స్పందించాలని, ఏదైనా సమస్య ఉన్నా, దానిని గ్రామ స్థాయి లోనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే, ప్రతి దరఖాస్తును భూ రికార్డులతో సరిపోల్చి, పూర్తి స్థాయిలో ధృవీకరించిన తర్వా త తగిన నిర్ణయాలు తీసుకోవా లని అధికారులను ఆదేశించా రు. జిల్లాలో భూ భారతి పోర్ట ల్ ద్వారా వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించి క లెక్టర్ సమీక్షా సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా మండలాల వారిగా తహశీల్దార్ల ను వారు అందుకున్న దరఖా స్తుల వివరాలను అడిగి తెలు సుకున్నారు.ప్రతి దరఖాస్తు పై నిర్దిష్ట సమాచారం, దశల వా రీగా తీసుకున్న చర్యలు, ప్రస్తు త స్థితిని కలెక్టర్ అడిగి తెలు సుకున్నారు. పరిష్కారంలో జా ప్యం జరగకుండా, నిర్దేశిత గ డువు ఆగస్ట్ 15 లోగా దరఖా స్తులను పరిష్కరించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. కలెక్టర్ స్పష్టం చేస్తూ, భూ సం బంధిత సమస్యల పరిష్కారం ప్రజలకు అత్యంత అవసర మైన అంశమని, ఈ దరఖాస్తు ల పై బాధ్యతతో స్పందించా లని తహశీల్దార్ల కు సూచించా రు.అనంతరం కల్యాణ లక్ష్మీ, షాది ముభారక్ పెండింగ్ ఉన్న మండలాల పరిధిలోని లబ్ధిదా రులకు చెక్కుల పంపిణీ కార్య క్రమానికి ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని ఆన్నారు. రేషన్ కార్డులు దృవీకరణ పా త్రల పై సమీక్షించారు.